బీఆర్ఎస్ నాయకుడి అంత్యక్రియల్లో పాల్గొన్న పెద్ది

ఐలయ్య అంత్యక్రియల్లో పెద్ది సుదర్శన్‌రెడ్డి

ఖానాపురం, ఫిబ్రవరి 7 : మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పల్లకొండ ఐలయ్య అనారోగ్యంతో గురువారం మృతి చెందగా బాధిత కుటుంబాన్ని శుక్రవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే, అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కార్మికులకు వృత్తి పన్ను రద్దు చేయాలి

వినతి పత్రం ఇస్తున్న బీఆర్‌టీయూ నాయకులు

నర్సంపేట, ఫిబ్రవరి 7: మున్సిపాలిటీలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల వేతనాల్లో ప్రొఫెషనల్ ట్యాక్స్(వృత్తి పన్ను)ను రద్దు చేయాలని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజ్ అన్నారు. తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్(బీఆర్‌టీయూ అనుబంధ) ఆధ్వర్యంలో శుక్రవారం నర్సంపేట మున్సిపల్ ఆర్ఐ సంపత్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు.యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గడ్డం సమ్మయ్య, కార్మికులు గజ్జెల మహేందర్, అలువాల రాజు, మాదాసి ప్రవీణ్, పుట్టపాక రవీందర్, కొల్లూరి రంజిత్, గౌతం, పుష్ప పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నర్సంపేట/ఖానాపురం, ఫిబ్రవరి 7: నర్సంపేట పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ విజయభాస్కర్‌రావు తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు కారణంగా ఉదయం 8 నుంచి 11 గంటల వరకు పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే, ఖానాపురం, మంగళవారిపేట విద్యుత్ సబ్‌స్టేషన్ల మరమ్మతు కారణంగా ఖానాపురం, కొత్తూరు, రంగాపురం, పెద్దమ్మగడ్డ, ధర్మరావుపేట, బుధరావుపేట, మంగళవారిపేట గ్రామాల్లో ఉదయం 8 నుండి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈఈ మంగమ్మ తెలిపారు. ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

ఊరకుంట శిఖం భూమిని కాపాడాలి

నెక్కొండ, ఫిబ్రవరి 7 : చంద్రుగొండలోని ఊరకుంట శిఖం భూమి కబ్జాకు గురైందని, తక్షణం సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేసి, కాపాడాలని స్థానిక రైతులు శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. చంద్రుగొండకు చెందిన సంగని మధు శిఖం భూమిని ఆక్రమించుకొని షెడ్డు నిర్మించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఊరకుంటలోని నీటిని బయటకు పంపిస్తూ సాగుకు, పశువులు, గొర్రెలు తాగడానికి నీళ్లు లేకుండా చేస్తున్నారన్నారు. సర్వే చేయించి భూమికి హద్దులు నిర్ణయించాలని డీఏవో శ్రీనివాస్‌కు విన్నవించారు. ఫిర్యాదు చేసిన వారిలో బక్కి సాంబయ్య తదితరులున్నారు.

నెక్కొండ డీసీసీ బ్యాంకు ఎదుట గిరిజనుల ఆందోళన

ఆందోళన చేస్తున్న చెరువుకొమ్మ తండావాసులు

నెక్కొండ, ఫిబ్రవరి 7 : సబ్సిడీ రుణాలు వస్తున్నాయని నమ్మించి ఫోర్జరీ సంతకాలతో రుణాలు తీసుకొని మాజీ సర్పంచ్ నిధులు స్వాహా చేశాడని చెన్నారావుపేట మండలం చెరువుకొమ్ము తండా వాసులు నెక్కొండ బ్యాంకు ఎదుట శుక్రవారం సాయంత్రం మరోసారి ఆందోళన చేశారు. తాము రుణాలే తీసుకోనప్పుడు బకాయిలు చెల్లించాలంటూ ఎలా నోటీసులు జారీచేస్తారంటూ బ్యాంకు అధికారులతో వాగ్వాదానికి దిగారు. మాజీ సర్పంచ్ బ్యాంకు వద్దకు రాగా, గొడవ ఎక్కువైంది. నెక్కొండ ఎస్సై మహేందర్ చేరుకొని పరిస్థితిని చక్కదిద్దారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు.

తీగరాజుపల్లిలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

సంగెం/గీసుగొండ, ఫిబ్రవరి 7 : సంగెం మండలంలోని తీగరాజుపల్లి గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. బాల వికాస సంస్థ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బాలశౌరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే, గ్రేటర్ 15వ డివిజన్ మొగిలిచెర్లలో నిర్మిస్తున్న బీరన్న ఆలయ భూమి పూజతో పాటు గంగదేవిపల్లిలో మున్నూరుకాపు భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
BUILDING FOR SALE

★H.No: 2-6-75, Circuit House, Nakalgutta Hanamkonda, Ground floor Bldg, 160.7 Sq.yds, 1000 sqft RCC buildup area, East Facing, 1.15 Cr. Clear tittle, Brokers pls excuse. **Contact: 9949912347, 999896 12347, 63025 53816.**
NTW-332462
WANTED
jobs Apply Now!
★శ్రీ ఆర్ముఖ బార్ & రెస్టారెంట్ కరీమాబాద్ యందు పనిచేయుటకు వర్కర్లు వెంటనే కావలెను. సంప్రదించగలరు. సెల్ : 8019803598.
NTW-326593
CHANGE OF NAME
★I, **MOHAMMED SALEEM BURAHAN** (Old Name) S/0.**MOHAMMED BURAHANODDIN**, R/o.H.No.4-9, Opp:ZP School, Madikonda (V) Kaziptet (M) Hanumakonda Dist-506142 T.S, have Changed my name from **MOHAMMED SALEEM BURAHAN to MOHAMMAD SALEEM**(New Name)for all purposes.
NTW-6551
CHANGE OF NAME
I **BAIRI RAVI CHANDRA**, S/o. AGAIAH GOUD, Aged 36 yrs, Occu: Pvt. Employee, R/o. H.No. 2-9-157/1/A, Road No.25, Vikas Nagar, Hanamkonda, Hanumakonda Dist. My daughter name Changed from **BAIRI KALAHARI PRIYA** D/o. **BAIRI RAVI CHANDRA**, to **BAIRI SREEVALLI** D/o. **BAIRI RAVI CHANDRA**,for all purposes.
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

- లోటు పాట్లను సరిదిద్దుకోవాలి
- కలెక్టర్ డాక్టర్ సత్య శారద

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఖిలావరంగల్, ఫిబ్రవరి 7 : జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పష్టం చేశారు. శుక్రవారం వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల నిర్వహణపై మండల ప్రత్యేక అధికారులు, ప్రిన్సిపాళ్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. హాస్టళ్లలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల తనిఖీ చేసిన వసతి గృహాలతోపాటు జిల్లా ఉన్నతాధికారులు, మండల ప్రత్యేకాధికారులు హాస్టళ్లను తనిఖీ చేసిన సమయంలో గుర్తించిన లోటుపాట్లను సరిదిద్దుకోవాలన్నారు. లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి శ్రద్ధతో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, సరైన వసతి సదుపాయాలను కల్పించాలన్నారు. ముఖ్యంగా ప్రతి ఆదివారం మెనూలో విద్యార్థులకు అందించే భోజనం ఫొటోలు గూగుల్ షీట్‌లో పంపించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని హాస్టళ్లలో ఆకస్మిక తనిఖీలు చేపడుతామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్డీవో కౌసల్యాదేవి, డీఈవో జ్ఞానేశ్వర్ ప్రిన్సిపాళ్లు, వార్డెన్లు పాల్గొన్నారు.

గ్రీన్ ఫీల్డ్ హైవేకు సహకరించాలి

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూ సేకరణపై రైతులు ఎలాంటి అపోహలు చెందకుండా సహకరించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో గీసుగొండ మండలం ఊకల్, మచ్చాపూర్ గ్రామాల రైతులతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవేతో జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. రైతులు భూములు ఇవ్వాలని కోరారు. మెరుగైన పరిహారం అందించేలా కృషి చేస్తామని చెప్పారు. సమావేశంలో వరంగల్ ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, తహసీల్దార్ రియాజుద్దీన్, జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ దివ్య పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్య విధాన పరిషత్ దవాఖానను విలీనం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో దవాఖానల పర్యవేక్షకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. నర్సంపేట టీ హబ్‌లో వైద్య పరీక్షల నిర్వహణ సక్రమంగా లేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. నిర్లక్ష్యాన్ని వీడి వైద్య పరీక్షలు చేసిన వెంటనే రిపోర్ట్‌లు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, వర్ధన్నపేట ప్రభుత్వ దవాఖానలో వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండాలన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, నర్సంపేట వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్, సూపరిండెంటెంట్ స్వామి, ప్రొఫెసర్లు డాక్టర్ కిషన్, డాక్టర్ రాంమూర్తి, డాక్టర్ లత పాల్గొన్నారు.

అరెస్టు చూపుతున్న టౌన్ సీఐ రమణమూర్తి

నర్సంపేటలో గంజాయి స్వాధీనం

నర్సంపేట, ఫిబ్రవరి 7 : అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని నర్సంపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం సాయంత్రం నర్సంపేట టౌన్ సీఐ రమణమూర్తి వివరాలు వెల్లడించారు. పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన ఫొటోగ్రాఫర్ నోముల హరిప్రసాద్ సులువుగా డబ్బులు సంపాదించాలకున్నాడు. తన స్నేహితుడు జక్కుల అజయ్‌తో కలిసి ఒరిస్సా నుంచి గంజాయి తీసుకొచ్చి గురువారం సాయంత్రం బైక్‌పై కొత్తగూడ రోడ్డులోని ప్రభుత్వ మెడికల్ కళాశాల సమీపంలో విక్రయించేందుకు వెళ్లారు. అక్కడ పోలీసులు తనిఖీ చేస్తుండగా చూసి పారిపోతుండగా హరిప్రసాద్‌ను పట్టుకున్నారు. అతడి నుంచి 3.450 కిలోల ఎండు గంజాయి, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విలువ రూ.87వేలు ఉంటుందని, ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు టౌన్ సీఐ రమణమూర్తి తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు అరుణ్‌కుమార్, రవికుమార్ పాల్గొన్నారు.

ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

సంగెం, ఫిబ్రవరి 7 : మండలంలోని పల్లారుగూడ శివారులో పేకాట శిబిరంపై వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించి, ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్సై నరేశ్ వివరాలు వెల్లడించారు. వరంగల్ టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఏ మధుసూదన్, సీఐ ఎం రంజిత్‌కుమార్, ఎస్సై వీ దిలీప్ బృందం పేకాట స్థావరంపై దాడులు చేసి పేకాడుతున్న ఎరుపుల స్వామి,ప ల్లంకొండ రమేశ్(ఎస్ఆర్ఆర్ తోట), బత్తుల రమేశ్, పాలకుర్తి సారంగపాణి (కరీమాబాద్), సంగరబోయిన కృష్ణ(పల్లారిగూడ), రాయపురం రమేశ్(కొండపర్తి, ఐనవోలు)ను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.14,540 నగదుతోపాటు రెండు జతల పేకముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

యువకుడిపై పోక్సో కేసు నమోదు

సంగెం, ఫిబ్రవరి7 : మండంలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికను అదే గ్రామానికి చెందిన యువకుడు ప్రేమ పేరుతో నిత్యం వేధిస్తూ లైంగికంగా ఇబ్బందులకు గురి చేస్తుండడంతో అతడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు విచారణ జరుపుతున్నట్లు ఆయన వివరించారు.

ట్రాక్టర్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

గీసుగొండ, ఫిబ్రవరి 7 : ట్రాక్టర్ ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని విశ్వనాథపురం శివారులో శుక్రవారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. దస్రుతండా శివారులోని మంగల్‌తండాకు చెందిన కేలోత్ విద్వేశ్వర్ కొమ్మాల సేజీ వద్ద వాటర్ క్యాన్ తీసుకొని తిరిగి మంగల్‌తండాకు వెళుతుండుగా ట్రాక్టర్ ఢీకొట్టింది. దీంతో కాలికి బలమైన గాయమైంది. స్థానికులు అతడికి వెంటనే 108 ద్వారా ఎంజీఎం దవాఖానకు తరలించారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

యాక దర్శనం(ఫైల్)

వర్ధన్నపేట, ఫిబ్రవరి 7 : ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఇల్లంద గ్రామంలో శుక్రవారం జరిగింది. మృతు డి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన లెల్లెల యాకదర్శనం(38) చేపల వ్యాపారం చేస్తూ జీవిస్తున్నాడు. కొంత కాలంగా భార్య, కుమారుడికి దూరంగా ఉంటున్నాడు. ఆర్థిక ఇబ్బందులతోపాటు మానసిక వేదనకు గురైన యాకదర్శనం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముగిసిన మొదటి విడత ప్రాక్టికల్స్

గిర్మాజీపేట, ఫిబ్రవరి 7 : ఇంటర్ ప్రాక్టికల్స్ మొదటి విడుత పరీక్షలు ముగిసినట్లు డీఐఈవో శ్రీధర్‌సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. చివరి రోజు శుక్రవారం ఉదయం సెషన్‌లో 16 మంది, మధ్యాహ్నం సెషన్‌లో ఇద్దరు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. రెండో విడుత ప్రాక్టికల్స్ శనివారం నుంచి 12 వరకు జరుగనున్నట్లు వివరించారు.

బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణపై స్పష్టతనివ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడా వెంకటరెడ్డి

నర్సంపేట, ఫిబ్రవరి 7: రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణలపై తక్షణమే స్పష్టత ఇవ్వాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడా వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు అన్యాయం చేయాలని చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఉన్నత విద్య కోసం వెళ్లిన భారత విద్యార్థులపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అక్రమ వలసలు అంటూ చేస్తున్న దుశ్చర్యలపై ప్రధాని మోడీ నోరు విప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అమలు కోసం తీర్మానం పెట్టి అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కులగణన సరిగ్గా జరుగలేదని, సర్వే నిస్పక్షపాతంగా ఉండే చర్యలు చేపట్టాలని కోరారు. బీసీ జనాభాకు తగిన విధంగా రిజర్వేషన్ కల్పించాలని పేర్కొన్నారు. గుడిసెలు వేసుకున్న ప్రతి కుటుంబానికి పట్టాలు ఇచ్చి ఇళ్లు కట్టించాలన్నారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేశ్, ఎస్‌కే భాష్మి, ప్రసాద్, గుంపెల్లి మునీశ్వర్, దండు లక్ష్మణ్, అక్కపెల్లి రమేశ్, యాకయ్య, కవిత, రవి, వీరునాయక్, సతీశ్ పాల్గొన్నారు. అలాగే, పట్టణంలోని మాదన్నపేట రోడ్ గుడిసెవాసుల కాలనీని వెంకట్‌రెడ్డి పరిశీలించి, అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు పెంచాలి

గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

ఖిలావరంగల్ : మెట్ల బావిని పరిశీలిస్తున్న కమిషనర్

వరంగల్, ఫిబ్రవరి 7 : గ్రేటర్ కార్పొరేషన్ లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు పెంచాలని కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ఆధ్వర్యంలో సూర్యకుటీర్, వెస్ట్ సిటీలో నిర్వహిస్తున్న నర్సరీలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వన మహోత్సవ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు అందజేసేందుకు పండ్లు, పూల మొక్కలు పెంచాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌వో రమేశ్ పాల్గొన్నారు. కాగా, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శి తార ఢిల్లీ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో క్యాంపు కార్యాలయం నుంచి కమిషనర్ పాల్గొన్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, ఇస్రో సంయుక్త సహకారంతో దేశంలోని వరంగల్, విజయనగరం, కోర్బా, భోపాల్, భువనేశ్వర్, ఇటానగర్, బుర్ఖాన్, నాగ్‌పూర్ నగరాలను అమృత్ 2.0లో ఎంపిక చేసిన విషయాన్ని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శి తార గుర్తుచేశారు. వరంగల్ నగరంలోని జలాశయాలను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. నీటి రీచార్జ్ ప్రాంతాలను గుర్తించాలన్నారు. ఈఈలు రవికుమార్, సంతోష్‌బాబు, డీఈలు రంగారావు, రాజ్‌కుమార్, కార్తీక్‌రెడ్డి పాల్గొన్నారు.

మెట్ల బావిని సందర్శించిన కమిషనర్

ఖిలావరంగల్ : శివనగర్‌లోని పురాతన మెట్ల బావిని బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే శుక్రవారం రాత్రి సందర్శించారు. రూ.40లక్షలతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట డీఈ రాజ్‌కుమార్, ఏఈ హరిబాబు, బీఆర్ఎస్ నాయకులు బిల్లా రాజు, అంజయ్య, కానుగంటి కృష్ణ, బిల్లా రాజ్‌కిరణ్, కార్తీక్ ఉన్నారు.

అధిక మోతాదులో యూరియా వాడకం సరికాదు

నెక్కొండ, ఫిబ్రవరి 7 : మక్కజొన్న పంటలో రైతులు అధిక మోతాదులో యూరియాను వినియోగిస్తున్నారని, అది మంచిది కాదని జిల్లా వ్యవసాయాధికారి కే అనురాధ అన్నారు. మండలంలోని పత్తిపాకలో పంటల సాగుపై రైతులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ మక్కజొన్న పంట పూర్తికాలం వరకు ఎకరాకు 4-6 బ్యాగుల యూరియా మాత్రమే వాడాలన్నారు. పత్తిపంట దిగుబడులు సాధించే పద్ధతులపై ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ వరంగల్ శాస్త్రవేత్త డాక్టర్ వీరన్న అవగాహన కల్పించగా, కూరగాయాలు, పండ్లతోటలు, ఆయల్‌ఫామ్ సాగు విధానం, ఎరువుల యాజమాన్యంపై జిల్లా ఉద్యాన అధికారి జీ సంగీతలక్ష్మి అవగాహన కల్పించారు. బీసీ ల్యాబ్ ఏడీఏ మాధవి, ఏవో నాగరాజు, ఏఈవోలు రాజేశ్, వసంత, రాజీవ్, అరుణ్ పాల్గొన్నారు.

అంధులకు పండ్ల పంపిణీ

కాశీబుగ్గ, ఫిబ్రవరి 7 : అలయన్స్ క్లబ్ వరంగల్ జిల్లా క్యాబినెట్ సెక్రటరీ పెంట కుమార్ కుమారుడు రాజ్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా కొత్తవాడలోని అంధుల పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం పండ్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా క్లబ్ ఇంటర్నేషనల్ వరంగల్ జిల్లా గవర్నర్ చిప్ప వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతుగా పేదలకు సాయం అందించాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ చైర్మన్ మంత్రి లింగమూర్తి, కుసుమ లింగమూర్తి, గజ్జెల ఓంకార్ లింగం, ఎండీ దస్తగిరి, దోమల నాగేందర్, కల్యాణి, మణిశంకర్, మానస, హైమావతి పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

కరీమాబాద్, ఫిబ్రవరి 7 : కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్ సారంగం అన్నారు. శుక్రవారం మామునూరులోని కృషి విజ్ఞాన కేంద్రంలో నూనెగింజలు, మక్కజొన్న, ఆయిల్‌ఫామ్ సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

మానసికోల్లాసానికి క్రీడా పోటీలు దోహదం

నర్సంపేట, ఫిబ్రవరి 7 : పిల్లల మానసికోల్లాసానికి క్రీడా పోటీలు దోహదం చేస్తాయని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ పావని, ఐసీడీఎస్ సీడీపీవో మధురిమ అన్నారు. బేటీ బచావో-బేటీ పడావో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు నిర్వహించిన పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ హర్షిత, ప్రిన్సిపాల్ కాంతారావు, సూపర్‌వైజర్ రమ పాల్గొన్నారు.

'హెచ్ఎంపై దాడి హేయం'

ఖానాపురం, ఫిబ్రవరి 7 : క్రమశిక్షణ లేని విద్యార్థిని మందలించిన దబీర్‌పేట జడ్పీహెచ్ఎస్ హెచ్ఎంపై విద్యార్థి తండ్రి దాడికి పాల్పడడం హేయమైన చర్య అని గెజిటెడ్ హెచ్ఎంల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ హెచ్ఎంపై దాడికి పాల్పడిన వ్యక్తిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలన్నారు. సమావేశంలో ఎంఈవో శ్రీదేవి, ఎంఎన్‌వో చరణ్ సింగ్ పాల్గొన్నారు.

నేడు పాఠశాలల్లో 'స్ఫూర్తి'

ఖానాపురం, జనవరి 7 : విద్యార్థుల్లో నైపుణ్యాలు, నైతిక విలువలను పెంపొందించేందుకు స్ఫూర్తి కార్యక్రమాన్ని శనివారం మండల పరిధిలో ప్రారంభించనున్నట్లు ఎంఈవో శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కలెక్టర్ పైలట్ ప్రాజెక్టు కింద ఖానాపురం మండలాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం 1.30 నుంచి 4 గంటల వరకు 14 పాఠశాలల్లో విశ్రాంత విద్యావంతులతో ఏకకాలంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఆమె వివరించారు.

నులిపురుగుల నివారణపై అవగాహన కార్యక్రమం

వరంగల్ చౌరస్తా/నల్లబెల్లి/దుగ్గొండి/ఖానాపురం, ఫిబ్రవరి7: జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా 10న నిర్వహించనున్న ఆల్బెండజోల్ మాత్రల పంపిణీపై అంగన్‌వాడీ, ఆశవర్కర్లకు శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం ఎంజీఎం ఆవరణలోని అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్‌లో పీపీ యూనిట్ వైద్యాధికారిణి డాక్టర్ యశస్వినీ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. చిన్నారులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే, నల్లబెల్లిలో ఎంపీడీవో అధ్యక్షతన వైద్యాధికారి ఆచార్య అవగాహన కల్పించారు. డాక్టర్ జ్యోతి, వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. దుగ్గొండిలో పీహెచ్‌సీ కిరణ్‌రాజ్ అవగాహన కల్పించగా ఎంపీడీవో లెక్కల అరుంధతి, ఎంఈవో వెంకటేశ్వర్లు, డాక్టర్ హుస్సేన్, సీహెచ్‌వో సలోమి, మనోజ, హైమ పాల్గొన్నారు. ఖానాపురం పీహెచ్‌సీలో వైద్యాధికారి మల్యాల అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగ